గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

సుబేదారి, డిసెంబర్ 13 : ఈ నెల 15,16వ తేదీల్లో జరగనున్న గ్రూప్-2 పరీక్షల సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీపీ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజులు ఉదయం 6 నుంచి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఈ సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్‌లు మూసివేయాలన్నారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

కాకతీయ వర్సిటీ ఎంఈఎఫ్ నూతన కమిటీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 13 : కేయూ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎంఈఎఫ్) నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా లైబ్రరీ అసిస్టెంట్ సుజాత, ఉపాధ్యక్షులుగా సుమన్, ప్రవీణ్, ఐలయ్య, విజయలక్ష్మి కొట్టె, కార్యదర్శులుగా సాయిప్రసాద్, మహర్షి, ఎమీల్య, మహిళా కార్యదర్శిగా పద్మావతి, సహాయ కార్యదర్శులుగా బాబు, దేవమ్మ, కోశాధికారిగా సుమన్, కార్యవర్గ సభ్యులుగా దేవదాసు, సాగర్, శ్రీనివాస్, గట్టయ్య, రణధీర్, నవీన్, నాగరాజుకుమార్, శోభన్‌కుమార్, ముఖ్య సలహాదారుడిగా ప్రొఫెసర్ రామచంద్రాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
I.A.No. 333/2024
in
O.S.NO. 58/2023

Between:
V.Sudhakar Reddy & Others
...Petitioners/Plaintiffs
And
A.Prabhakar Reddy & Others
...Respondents/Defendent

NOTICE

1. Suram Laxmi, W/o. Venkat Reddy, Age: 65, Occ: Housewife.
2. Suram Malla Reddy, S/o. Venkat Reddy, Age: 45, Occ: Agril.
3. Suram @ Godishala Nagarani, W/o. G.Thirupathi, Age: 47, Occ: Household. All are R/o. Devannapet (V), Mo: Hasanparthy, Dist.: Hanumakonda.

You here by call up to appear before the Hon'ble Court on 30-12-2024 at 10.30 A.M. personally or through Advocate.

The above IA is filed for adding Lrs of Plaintiff No. 4 (Suram Venkat Reddy) by transposing as Def.No. 6 to 8 in the suit.

in case of failure to appear on the schedule Date the matter will decided in your absence. Hence, your appearance is must before the Hon'ble Court.

(By the Order of the Hon'ble Court)
Sd/- PEDDI SATHISH KUMAR, Advocate
H.No. 6-3-158 & 159, Brahmanwada, Hanumakonda, Warangal, Dist., **Cell: 9849433307.**
Dt: 13/12/2024

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
I.A.No. 527/2024
in
O.S.NO. 58/2023

Between:
V.Sudhakar Reddy & Others
...Petitioners/Plaintiffs
And
A.Prabhakar Reddy & Others
...Respondents/Defs.

NOTICE

1. Ayyala @ Suram Thirupathi, W/o. Suram Bapi Reddy, D/o. A.Prathap Reddy, Age: 42, Occ: Agril., R/o. Devannapet (V), Mo: Hasanparthy, Dist.: Hanumakonda.
2. Ayyala @ Alluri Rajamma, W/o. Alluri Narsimha Reddy, D/o. A.Narayana, Age: 60, Occ: Household, R/o. Elukurthy (V), Mo: Geesugonda, Dist.: Warangal.

You here by calls upon to appear before the Hon'ble Court on 30-12-2024 at 10.30 A.M. before Hon'ble Court personally or through your Advocate.

The above IA is filed U/o. 22.R4 c.p.c. for bring the Lrs of Defendent No. 2 and D3 as Defendent No. 9 & 10. If you not appear on the Court as per schedule, the matter will decided in your absence. Hence, this notice.

By the Order of the Hon'ble Court
Sd/- PEDDI SATHISH KUMAR, Advocate
H.No. 6-3-158 & 159, Brahmanwada, Hanumakonda, Warangal, Dist., **Cell: 9849433307.**
Dt: 13/12/2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

PLOT FOR SALE

★ Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నెలాఖారులోగా సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- పెంబర్తి, భీమారంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తనిఖీ

హసన్‌పర్తి, డిసెంబర్ 13 : ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వేను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని పెంబర్తి, భీమారంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను శుక్రవారం సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారుల గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలన్నారు. రేషన్‌కార్డులో తప్పనిరిగా లబ్ధిదారుని పేరు ఉండేలా చూడాలని, వారి వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నట్లయితే అటువంటి దరఖాస్తుల్లో తగిన వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీవో కరుణాకర్‌రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు జోరిక పూల, తాళ్లపల్లి రమాదేవి, తాళ్లపల్లి రమేశ్, గోపాల్, సుధాకర్, కారోబార్ సదానందం పాల్గొన్నారు.

దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

కాజీపేటలో గంజాయి స్వాధీనం

కాజీపేట, డిసెంబర్ 13 : పట్టణంలో గంజాయి కలిగి ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కాజీపేట ఎస్సై శివకృష్ణ కథనం ప్రకారం.. పట్టణంలో శుక్రవారం సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా భవానీ థియేటర్ సమీపంలో ప్లాస్టిక్ కవర్ కలిగిన ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని కవర్‌ను తనిఖీ చేయగా, 900 గ్రాముల ఎండు గంజాయి బయట పడింది. ఏపీలోని మచిలీపట్నానికి చెందిన ఇ తోట కృష్ణమోహన్(49) గతంలో వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేసి వచ్చే డబ్బులతో జల్సాలు చేస్తుండేవాడు. పలుమార్లు జైలుకు వెళ్లాడు. కాగా, అతడికి నాలుగేళ్లుగా గంజాయి తాగడం అలవాటైంది. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌లోని ఇటార్సీ పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు కాజీపేట భవానీ సినిమా థియేటర్ వద్ద అమ్మేందుకు వచ్చానని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

నిందితుడిని అరెస్టు చేస్తున్న పోలీసులు

ఇంట్లో గంజాయి మొక్క.. ఒకరి అరెస్టు

సుబేదారి, డిసెంబర్ 13 : ఇంట్లో గంజాయి మొక్క పెంచుతున్న వృద్ధుడిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. న్యూశాయంపేటకు చెందిన అట్ల వెంకటనర్సయ్య ఇంటి ఆవరణలో గంజాయి మొక్క పెంచాడు. విషయం తెలుసుకున్న యాంటీ డ్రగ్స్ టీం అక్కడికి వెళ్లి మొక్కను ధ్వంసం చేసి, వెంకటనర్సయ్యను అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు, (ఇన్‌సెట్‌లో) గంజాయి మొక్క

రూ.80వేల విలువైన గుట్కాలు స్వాధీనం

పరకాల/శాయంపేట, డిసెంబర్ 13 : కిరాణా షాపులో విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ క్రాంతికుమార్ పేర్కొన్నారు. పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పుల్లెల్ల సత్యనారాయణ దుకాణంలో గుట్కాలు అమ్ముతున్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి రూ.80,160 విలువైన అంబర్, గుట్కా, టొబాకో ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. కిరాణా షాపు నిర్వాహకుడు సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. అలాగే గుట్కాలు విక్రయిస్తున్న వ్యాపారిని అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. శాయంపేటలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సాయి కిరాణా దుకాణంలో గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నట్లు సమాచారం రాగా, పోలీసులు తనిఖీ చేశారు. రూ.21వేల విలువైన గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. యజమాని వెంకటేశ్వర్లును అరెస్టు చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మడికొండ, డిసెంబర్ 13 : పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ ఎంజీఎం దవాఖానలో మృతి చెందాడు. మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. జఫర్‌ఘడ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన ఎండీ ఆజాద్(19) బోడగుట్టలో నివాసం ఉంటున్నాడు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈ నెల 10న కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి తండ్రి అజీమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దివ్యాంగుల హక్కులు కాపాడాలి

హనుమకొండ, డిసెంబర్ 13 : దివ్యాంగుల ఎదుగుదలకు చేయూత ఇవ్వడంతో పాటు వారి హక్కులను కాపాడాలని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ చైర్మన్ సాయి రమేశ్ అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్‌పర్సన్, కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ అనితారెడ్డి అధ్యక్షతన హనుమకొండలోని స్పందన మానసిక ఆశ్రమంలో శుక్రవారం జరిగిన ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లలకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. సౌత్ ఇండియా చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ చైర్మన్ రామ్మోహన్, రాష్ట్ర జాయిం ట్ సెక్రటరీ నవీన్, స్పందన నిర్వాహకులు సుచరిత, రాజేందర్‌రెడ్డి, వసుధ, హరిత, ప్రభాకర్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

పేదలకు వైద్యం, విద్య అందించాలి

శాయంపేట/ఐనవోలు, డిసెంబర్ 13 : నిరుపేదలకు ఉచిత విద్య, వైద్యంతో పాటు ఐదు డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శాయంపేటలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల అమరేందర్ అధ్యక్షతన చేపట్టిన దీక్షను భూ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదాసి అబ్రహం, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద రమేశ్ ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సలీం పాషా, మండల ప్రధాన కార్యదర్శి మధు, చిరంజీవి, రామ్ చరణ్, సదానందం పాల్గొన్నారు. అలాగే పార్టీ ఐనవోలు మండలాధ్యక్షుడు కొత్తూరు ప్రవీణ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షను జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు ప్రారంభించారు. ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్, సాయి కృష్ణ, జయపాల్ పాల్గొన్నారు.

శాయంపేట : దీక్షల్లో పాల్గొన్న నాయకులు

పత్తిసాగులో మెళకువలు పాటించాలి

దామెర, డిసెంబర్ 13 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగ శాస్త్రవేత్త సౌమ్య మాట్లాడుతూ.. రైతులు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే కూలీల ఖర్చు, పంటకాలం తగ్గి ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. అలాగే పత్తి పంటలో యాంత్రీకరణ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రత కన్సల్టెంట్ సారంగం, ఏడీఏ మాధవి, సస్యరక్షణ శాస్త్రవేత్త రాజు, ఐలేశ్, రాజేశ్వర్‌రావు, రవి, ఏవో రాకేశ్ పాల్గొన్నారు.

వాహన మరమ్మతుల్లో జాప్యం చేయొద్దు

వాహన షెడ్‌ను తనిఖీ చేసిన మేయర్

వరంగల్, డిసెంబర్ 13 : పారిశుధ్య వాహనాల మరమ్మతుల్లో జాప్యం చేయవద్దని, షెడ్‌కు వచ్చిన వాహనాలను వెంటనే రిపేర్ చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె బాలసముద్రంలోని వాహనాల రిపేర్ షెడ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో సమగ్రంగా చెత్త సేకరణ జరగాలంటే రవాణా వ్యవస్థ బాగుండాలన్నారు. వాహనాల మరమ్మతుల కాంట్రాక్టర్ స్పందించకుంటే నోటీసులు జారీ చేసి వేరే కాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. షెడ్‌లో స్క్రాప్‌ను వెంటనే తొలగించాలని, అందుకు టెండర్ పిలువాలన్నారు. చెత్త తరలింపు వాహనాలకు ట్రాకింగ్ సిస్టం ఆమర్చి యాప్‌కు అనుసంధానం చేయాలని సూచించారు. వాహన డ్రైవర్ మొబైల్ నంబర్లను లింక్ చేయాలన్నారు. మెకానిక్‌లకు డ్రెస్ కోడ్‌తో పాటు హెల్మెట్లను అందజేయాలన్నారు. మరమ్మతులను నిత్యం సీఎంహెచ్‌వో, ఎస్ఈలు పర్యవేక్షించాలన్నారు. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈలు మహేందర్, సంతోష్ బాబు, డీఈ శివానంద్, ఏఈలు సంతోష్, ఫణికుమార్ పాల్గొన్నారు.

మరమ్మతుల షెడ్‌ను పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి

హనుమకొండ బస్‌స్టేషన్‌లో చైన్ స్నాచింగ్

పోలీసులు ఉండగానే ఘటన

సుబేదారి, డిసెంబర్ 13 : హనుమకొండ బస్‌స్టేషన్‌లో మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడును లాక్కెళ్లిన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హుజూరాబాద్‌కు చెందిన మాస సరళ హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్తున్నది. హుజూరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులో హనుమకొండ బస్‌స్టేషన్‌కు వచ్చింది. ఇక్కడ ఒకటో ప్లాట్‌ఫాంలో హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కుతుండగా సరళ మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్‌ను మహిళా దొంగ లాక్కెళ్లింది. బాధితురాలు బస్సు ఎక్కిన తర్వాత మెడలో చైన్ లేకపోవడం గమనించి లబోదిబోమంటూ బస్సు దిగింది. అక్కడే ఉన్న ఇంటర్‌సెప్టర్ పోలీసులకు విషయం చెప్పడంతో సీసీ కెమెరాల పుటేజీ పరిశీలించారు. అయితే, చోరీ జరిగిన సమయంలో బాధితురాలు ఎక్కిన బస్సు పాయింట్ పక్కనే ఇంటర్‌సెప్టర్ వాహనంలో పోలీసులు ఉన్నారు. అయినా మహిళా దొంగ ముఖానికి స్కార్ప్ కట్టుకొని పోలీసుల కళ్లు గప్పి చైన్ లాక్కెళ్లడం గమనార్హం.

కేయూ ఎదుట సీఎం దిష్టిబొమ్మ దహనం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 13 : కేయూ రెండో గేట్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని క్యాబినెట్ దేశ చరిత్రలోనే లేదన్నారు. రాష్ట్ర విద్యార్థులకు ఈ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి విద్యార్థుల ఓట్లతో గెలిచిన రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

హసన్‌పర్తి, డిసెంబర్ 13 : మండలంలోని టీజీఆర్‌జేసీ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా క్రైస్తవ మతప్రార్థనలు చేయించిన ప్రిన్సిపాల్ ఇందుమతిని తక్షణమే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బయట నుంచి పాస్టర్‌లు వచ్చి యథేచ్ఛగా మతప్రచారాలు చేయడమే కాకుండా విద్యార్థులను బలవంతపు మతమార్పిడీకి ప్రోత్సహించేలా ప్రతి ఆదివారం కళాశాలలోని ఒక గదిలో ప్రార్థనలు చేయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కళాశాల ప్రధాన ద్వారానికి క్రైస్తవ మతానికి సంబంధించిన స్టార్ సింబల్స్‌ను ఏర్పాటు చేయడం, క్రిస్మస్ వేడుకల పేరుతో విద్యార్థులకు బైబిళ్లను పంచారని, అలాగే విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి గత ఏడాది క్రిస్మస్ వేడుకలు నిర్వహించారన్నారు. 21 ఏళ్లుగా కళాశాలలో పని చేస్తూ కళాశాలను మత మార్పిడీ కేంద్రంగా తయారు చేశారని విమర్శించారు. అదేకాకుండా కళాశాలలోని చెట్లను నరికించి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపించారు. తక్షణమే ప్రిన్సిపాల్ ఇందుమతిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సహ కార్యదర్శి సందీప్‌రెడ్డి, నాగుల ప్రసాద్, నంగునూరి నాగరాజు, బజరంగ్‌దళ్ సంయోజక్ బండి రోహిత్‌యాదవ్, వెంకట్, రమేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హనుమకొండ/ఆత్మకూరు/దామెర/శాయంపేట/ఐనవోలు, డిసెంబర్ 13 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబారెడ్డి తెలిపారు. కేయూసీ సబ్ స్టేషన్ పరిధిలోని కిషన్‌పుర ఫీడర్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కిషన్‌పుర, లష్కర్ బజార్, కొత్తూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు హనుమాన్‌నగర్, డబ్బాలు, సగర కాలనీ, కేయూ మొదటి గేట్ ఏరియాలు, న్యూ శాయంపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మద్యాహ్నం 2.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. బాలసముద్రం సబ్ స్టేసన్ పరిధిలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు యాదవనగర్, ఆర్ఈసీ, వెస్ట్ సిటి, సోమిడి, మడికొండ, రాంపుర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని వివరించారు.

ఆత్మకూరు సబ్‌స్టేషన్ పరిధిలోని మల్కపేట 11 కేవీ ఫీడర్ పనుల కారణంగా మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు ఆత్మకూరు, బ్రాహ్మణపల్లి, తిరుమలగిరి, మల్కపేట, కొత్తగట్టు, గూడెప్పాడ్ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తుమ్మ వెంకటేశ్వర్లు తెలిపారు.

దామెర, ల్యాదెళ్ల, వెంకటాపూర్, సింగరాజుపల్లి, ఓగ్లాపూర్, దమ్మన్నపేట, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఏఈ గుర్రం రమేశ్ తెలిపారు.

శాయంపేట మండలంలోని శాయంపేట, కొప్పుల, గట్లకనపర్తి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ చందూలాల్ తెలిపారు.

ఐనవోలు మండలంలోని కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధి కొండపర్తి, ముల్కలగూడెం, నర్సింహులగూడెం, భట్టుపల్లి గ్రామాల్లో వనమాలకనపర్తి ఏజీఎల్ పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, వెంకటాపురం పరిధిలోని వనమాలకనపర్తి, వెంకటాపురం, గుంటూరుపల్లి గ్రామాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సురేశ్‌కుమార్ తెలిపారు.

సెలవుపై వెళ్లిన కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, డిసెంబర్ 13 : కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు సెలవుపై వెళ్తున్నారు. వ్యక్తిగత కారణాలతో 10 రోజుల సెలవుపై వెళ్తుండగా, వరంగల్ కలెక్టర్ సత్యశారదకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వృద్ధురాలి మర్డర్ మిస్టరీ ఎప్పుడు వీడుతుందో?

ఏడాదైనా కేసు చేధించని పోలీసులు

కాజీపేట, డిసెంబర్ 13 : కాజీపేట 62వ డివిజన్ పరిధిలోని రహ్మత్‌నగర్‌లో వృద్ధురాలిని గుర్తు తెలియని వ్యక్తులు కిరాతకంగా కొట్టి చంపిన ఘటన ఏడాది పూర్తయినా ఆ హంతకులు పోలీసులకు చిక్కలేదు. రహ్మత్ నగర్‌కు చెందిన కన్నె విజయ(68) గత ఏడాది డిసెంబర్ 14న ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లి గల్లీలో విగతజీవిగా కనిపించింది. దుండగులు ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు ఎత్తుకెళ్లారు. మృతురాలి కోడలు స్థానికుల సహకారంతో కాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి, డాగ్ స్కాడ్, క్లూస్ టీం సాయంతో ఆధారాలు సేకరించారు. విజయ వడ్డీ వ్యాపారం చేసేది. దీంతో ఆమె వద్ద అప్పు తీసుకున్న వారు హత్య చేశారా? వేరే చోట హత్య చేసి, మృతదేహాన్ని ఇంటి సమీపంలో పడేశారా? లేక నగల కోసమే హత్య జరిగిందా? ఇలా విభిన్న కోణాల్లో విచారణ చేపట్టిన పోలీసులకు ఏ క్లూ దొరకలేదు. బయటికి వెళ్లిన విజయను హత్య చేసిన నిందితులు ఆమె శరీరాన్ని సబ్బుతో కడిగి ఇంటి సమీపంలో అర్ధరాత్రి దాటిన తర్వాత పడేసి వెళ్లారు. ఏడాదిగా క్రైం, టాస్క్‌ఫోర్సు, స్పెషల్ టీం, స్థానిక పోలీసులు చాలా మందిని విచారించినా మిస్టరీ మాత్రం వీడలేదు. పోలీసులకు ఈ కేసు 'దృశ్యం' సినిమా రీతిలో తలబొప్పి కట్టించింది. హత్య జరిగినప్పుడు ఉన్న అధికారులు బదిలీపై వెళ్లడంతో కొత్తగా వచ్చిన అధికారులకు ఈ కేసు కొత్తగా మారడంతో తిరిగి విచారణ జరుపుతున్నారు. మర్డర్ జరిగినప్పుడు పోలీసులు వేగంగా విచారిస్తే నిందితులు అప్పుడే పట్టుబడే వారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, సీపీ అంబర్ కిశోర్ ఝా పలు క్రైం సమావేశాల్లో విజయ హత్య కేసును పరిష్కరించాలని పోలీసులకు ఆదేశించినట్లు సమాచారం.

కన్నె విజయ(ఫైల్)

ముగ్గురు దొంగల అరెస్టు

- రూ.3లక్షలు, నాలుగు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం
- పరకాల ఏసీపీ సతీశ్‌బాబు

దామెర, డిసెంబర్ 13 : జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న ముగ్గురిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దామెర పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఏసీపీ సతీశ్ బాబు వివరాలు వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతి, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన మల్ల భరత్, వరంగల్ మండలం కొత్తపేటలో ఉంటున్న గోవిందరావుపేటకు చెందిన వంగూరి మధు స్నేహితులు. వీరు కోళ్లపందేలు ఆడేందుకు గ్రామాల్లో నాటుకోళ్ల దొంగతనాలు చేస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు. వీరికి రెండు సంవత్సరాల క్రితం హైదరాబాద్ ఘట్‌కేసర్‌కు చెందిన కొత్త కొండ వికాస్ పరిచయమయ్యాడు. వికాస్ లాంగ్ డ్రైవ్ యాప్‌లో కార్లను బుక్‌చేసి నల్లగొండ, చిట్యాల, వరంగల్ పరిధిలోని దుగ్గొండి, కమలాపూర్, చెన్నారావుపేట, కొయ్యూరు, గీసుకొండ, దామెర ప్రాంతాల్లో 63 గొర్రెలు, మేకలు దొంగిలించారు. వాటి విలువ సుమారు రూ.4.98లక్షలు ఉంటుంది. దొంగిలించిన గొర్రెలు, మేకలను హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల్లో నడిచే సంతలకు తీసుకెళ్లి విక్రయించి సొమ్ము చేసుకునేవారు. ఈ నెల 9న తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో దామెర మండలం కోగిల్వాయి గ్రామాన